GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.

వివరాలకు కోసం: 8919710365, 7382990365, 8498972434 కాల్/మెసేజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం...

epaper,www.tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 276 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారంవారం 04.04.2025 | పేజీలు : 3

## ట్రంప్ సుంకాల్లో...

# కొత్త అవకాశాల వేట



- వికసిత భారత్ లక్ష్యంగా మేధో మథనం
- భారత వాణిజ్య శాఖ కీలక ప్రకటన

**టీ మీడియా, ఏప్రిల్ 3,ఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలపై భారత వాణిజ్య శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. అమెరికా వాణిజ్య విధానంలో జరిగిన నూతన పరిణామం వల్ల ఏర్పడే అవకాశాలపై తాము ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నామని వెల్లడించింది. అమెరికా సర్కారు నూతన విధానాల వల్ల భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉంటుందనే దానిపై సమీక్షిస్తున్నట్లు తెలిపింది.మేం వికసిత భారత్ లక్ష్యంగా మేధోమథనం చేస్తున్నాం. అమెరికాకు ఎగుమతులు చేసే అన్ని రంగాలతో సంప్రదింపులు జరుపుతున్నాం. వారి అభిప్రాయాలను సేకరిస్తున్నాం. ట్రంప్ విధించే అదనపు దిగుమతి సుంకాల వల్ల ఎలాంటి ప్రభావం పడుతుందనేది తెలుసుకుంటున్నాం" అని భారత వాణిజ్య శాఖ పేర్కొంది.

భారత్, అమెరికా ముమ్మర చర్చలుప్రస్తుతం భారత్, అమెరికా వాణిజ్య సంఘాల మధ్య ముమ్మర చర్చలు జరుగుతున్నాయి. వివిధ రంగాల్లో ఇరువైపులా ప్రయోజనకరంగా ఉండేలా ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకునే దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇరుదేశాల సప్లై చైన్ వ్యవస్థలను మరింత బలంగా ఏకీకృతం చేసే అంశంపైనా సంప్రదింపులు జరుగుతున్నాయి. మేం రాబోయే రోజుల్లోనూ ఈ అంశంపై ట్రంప్ సర్కారుతో టచ్‌లోనే ఉంటాం" అని భారత వాణిజ్య శాఖ స్పష్టం చేసింది.కెటలైజింగ్ ఆపర్చునిటీస్ ఫర్ మిలిటరీ పార్ట్‌నర్‌షిప్, యాక్సిలరేటెడ్ కామర్స్ అండ్ టెక్నాలజీ (కాంపాక్ట్) పేరుతో భారత్–అమెరికా కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలు చేయించే దిశగా కసరత్తు జరుగుతోంది. "ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం కాంపాక్ట్ అమలు అవసరం" అని వాణిజ్యశాఖ పేర్కొంది.

### ట్రంప్ ఆర్డర్‌లో ఏముంది?

అన్ని దేశాల నుంచి అమెరికా చేసుకునే దిగుమతులపై 10 శాతం నుంచి 50 శాతం దాకా అదనపు సుంకాన్ని విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఆదేశాన్ని జారీ చేశారు. ఇందులో కనిష్టంగా 10 శాతం అదనపు సుంకం విధించే ప్రక్రియ 2025 ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వస్తుంది. నిర్దిష్టంగా వివిధ దేశాలు లక్ష్యంగా అదనపు దిగుమతి సుంకాన్ని విధించే ప్రక్రియ 2025 ఏప్రిల్ 9 నుంచి ప్రారంభమవుతుంది. ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలోని మొదటి అనుబంధ విభాగం (అనెక్స్) ప్రకారం భారత్‌పై 27 శాతం దాకా అదనపు దిగుమతి సుంకాన్ని విధిస్తారు" అని భారత వాణిజ్య శాఖ వెల్లడించింది.

### చైనాతో ఆ వేడుకలేంటి

మిత్రదేశమైన అమెరికా మనపై 26శాతం సుంకాలు విధిస్తే ఏం చేయబోతున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ నిలదీశారు. లోక్‌సభలో జీరో అవర్ సందర్భంగా మాట్లాడిన రాహుల్– భారత్, చైనా సంబంధాల 75వ వార్షికోత్సవ వేడుకలపై విమర్శలు గుప్పించారు. భారత్‌లో 4వేల చదరపు కిలోమీటర్ల భా భూభాగాన్ని చైనా ఆక్రమించిందని వ్యాఖ్యానించారు. తాము సరిహద్దుల్లో సాధారణ స్థితికి వ్యతిరేకం కాదనీ, అయితే గల్వాన్ ఘర్షణలకు ముందున్న యథాతథ స్థితి ఉండాలని స్పష్టం చేశారు.

### ట్రంప్ టారిఫ్‌ల వల్ల మనకే చేటు

మన భూమిని మనం తిరిగి సాధించాలని రాహుల్ గాంధీ అన్నారు. విదేశాంగ విధానంలో ఇందిరాగాంధీ– లెఫ్ట్, రైట్‌లలో ఏదో ఒక వైపు కాకుండా నిటారుగా ఉన్నారని రాహుల్ తెలిపారు. అయితే ఇప్పటి బీజేపీ, ఆరెస్సెస్ మాత్రం తమ ముందుకు వచ్చే ప్రతీ విదేశీ శక్తికి తల వంచడమే విధానంగా పెట్టుకున్నాయని విమర్శించారు. తలవంచడం వారి చరిత్రలోనే ఉందన్నారు అమెరికా విధించిన టారిఫ్‌ల వల్ల మన ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందనీ, ఈ అంశంలో ఏం చర్యలు తీసుకుంటారో చెప్పాలని రాహుల్ ప్రశ్నించారు.

### చైనాతో అలా వ్యవహరించడం దిగ్భ్రాంతికి గురిచేసింది

ఇటీవల మన విదేశాంగశాఖ కార్యదర్శి (విక్రమ్ మిస్రి), చైనా రాయబారితో కలిసి కేకును కట్ చేయడాన్ని చూసి నేను దిగ్భ్రాంతి చెందాను. మన భూభాగంలో అసలేం జరుగుతోందనేది ప్రశ్న. 20 మంది వీర జవానులు అమరులయ్యారు (గల్వాన్ లోయ ఘర్షణ). వారి త్యాగాలపై కేక్‌ను కట్ చేసి వేడుకలు చేసుకుంటున్నారు. ప్రధానితో పాటు రాష్ట్రపతి చైనాకు లేఖ రాశారని మాకు సమాచారం తెలిసింది. ఇది మన అధికారులు మనకు చెప్పలేదు. ప్రధాని, రాష్ట్రపతులు లేఖలు రాసినట్లు చైనా రాయబారి చెబితే మనకు తెలిసింది. మరోవైపు మన మిత్రదేశమైన అమెరికా మన ఉత్పత్తులపై 26శాతం సుంకాలు విధించాలని ఒక్కసారిగా నిర్ణయించింది. ఇది మన ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తుంది. మన ఆటో, ఔషధ, వ్యవసాయ రంగాలు కూడా జాబితాలో ఉన్నాయి. మన భూభాగంతో పాటు మిత్ర దేశం అమెరికా విధించిన టారిఫ్‌ల విషయంలో మీరు ఏం చేస్తున్నారనే అంశాలపై మాకు జవాబు కావాలి.(రాహుల్‌గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత)

## రాజ్యసభ ముందుకు

# వక్ఫ్ బిల్లు

- వ్యతిరేకించిన కాంగ్రెస్



**టీ మీడియా, ఏప్రిల్ 3,ఢిల్లీ:** లోక్‌సభలో ఆమోదం పొందిన వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లును– గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. రాజ్యసభలో ఈ బిల్లుపై చర్చించడానికి 8 గంటలు కేటాయించారు. అవసరమైతే మరింత సమయం పెంచనున్నారు. ఆ తర్వాత ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్?డీఏకు స్వల్ప ఆధిక్యం ఉండటం వల్ల బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఈ వక్ఫ్? బిల్లు చట్టంగా మారనుంది.

### మతంతో ఎలాంటి సంబంధం లేదు"

ఈ సందర్భంగా కిరణ్ రిజిజు ప్రసంగించారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తేవటం సహా సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా వక్ఫ్ బోర్డు పనితీరు మెరుగుపర్చడమే ఈ బిల్లు లక్ష్యమని చెప్పారు. ఈ బిల్లుకు మతంతో ఎలాంటి సంబంధం లేదని, ఆస్తుల నిర్వహణలో బోర్డు పనితీరు మెరుగుపర్చటమే లక్ష్యమన్నారు. అన్నివర్గాలకు చెందిన ముస్లింలను వక్ఫ్ బోర్డులోకి తేనున్నట్లు కేంద్రమంత్రి చెప్పారు. 2004లో 4.9లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72లక్షలకు పెరిగినట్లు సభ దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాల కోసమే ఈ బిల్లు తెచ్చినట్లు తెలిపారు. రక్షణ, రైల్వే శాఖల తర్వాత వక్ఫ్ బోర్డుకే అత్యధికంగా ఆస్తులు ఉన్నాయని కిరణ్ రిజిజు చెప్పారు.ముస్లిం ధార్మిక వ్యవస్థ లేదా ముస్లిం ఆస్తుల నిర్వహణలో ముస్లింయేతరుల జోక్యం ఉండదు. ఆ ప్రశ్నే తలెత్తదు. వక్ఫ్ నిర్వహణలో, ఆస్తుల నిర్వహణలో వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు ఏమేం చేయొచ్చు. ముస్లింలు ఎవరైన తమ ఆస్తులను ట్రస్ట్ ద్వారా నిర్వహించాలనుకుంటే అందుకు ఎలాంటి ఆంక్షలు లేవు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ సరిగ్గా ఉందా లేదా అని పర్యవేక్షించటానికే వక్ఫ్ బోర్డు ఏర్పాటైంది తప్ప వక్ఫ్ ఆస్తులను నిర్వహించేందుకు కాదు. ప్రాథమికంగా పారదర్శకత, జవాబుదారితనం, సమర్థత వంటి మూడు అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ బిల్లు తెచ్చాం."
(కిరణ్ రిజిజు, కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి)

### తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని దుయ్యబట్టింది. రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున చర్చను ప్రారంభించిన ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్ అధికార పార్టీ దేశ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు. జేపీసీలో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సును కూడా ఈ బిల్లులో చేర్చలేదని అన్నారు. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణించేలా ఈ బిల్లు ఉందని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. రాజ్యసభలో ఈ బిల్లును బుల్డోజ్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 240 స్థానాలు గెలుపొందిన బీజేపీ తన ఓటుబ్యాంక్‌ను పెంచుకునేందుకు 2024లో ఈ బిల్లు తెచ్చిందని కాంగ్రెస్ ఎంపీ హుస్సేన్ ఆరోపించారు.

### వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడివేడిగా జరిగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా 288 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి.వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త వక్ఫ్? బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈ మేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు జరగనున్నాయి. ముస్లింల నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభ ముందుకు తీసుకువచ్చింది. అప్పుడు ఈ బిల్లుపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపింది కేంద్రం. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

# దేశవ్యాప్తంగా టోల్ ట్యాక్స్ పెంపు

## - హైవే ఎక్కితే ఇక బాదుడే



**టీ మీడియా, ఏప్రిల్ 3,ఢిల్లీ:**హైవే ప్రయాణికులకు షాకింగ్ న్యూస్. ఇకపై హైవేలో ప్రయాణం మీ జేబుకు భారంగా మారనుంది. ఎందుకంటే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా టోల్ ట్యాక్స్ పేమెంట్?ను పెంచింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా హైవే విభాగాలపై టోల్ ఛార్జీలను సగటున 4 నుంచి 5 శాతం వరకు పెంచినట్లు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది. అయితే జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో డ్రైవర్లకు పెరిగిన ఈ టోల్ పన్ను ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వచ్చిందని గమనించాలి.ఏడాది తిరగకముందే మళ్లీ పెంపు: గతంలోనే జూన్ 2024లో ఈ టోల్ ట్యాక్స్ పెంచారు. ఇప్పుడు ఏడాది లోపే మరోసారి టోల్ పన్ను పెరగడం గమనార్హం. టోకు ధరల సూచిక ఆధారంగా ద్రవ్యోల్బణంతో టోల్ రేట్లను సమలేఖనం చేసే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియావార్షిక సమీక్షలో భాగంగా ఈ టోల్ పన్ను పెంపుదల వచ్చింది. అయితే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అన్ని జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలకు వేర్వేరు టోల్ రేట్ల పెంపుదలలను ఆదేశించిందని సమాచారం. అంటే వివిధ టోల్ ప్లాజాలు, మార్గాలలో వివిధ రకాల వాహనాలకు టోల్ పన్ను భిన్నంగా పెరిగిందన్నమాట.ప్రధాన మార్గాల్లో టోల్ పన్ను పెంపు: దేశవ్యాప్తంగా ప్రధాన మార్గాలను ఉపయోగించే డ్రైవర్లపై తాజా టోల్ పన్ను పెరుగుదల ప్రభావం చూపుతుందని తెలుస్తోంది. ఈ మార్గాల్లో దిల్లీ–మీరట్ ఎక్స్‌ప్రెస్‌వే, తూర్పు పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే, దిల్లీ–జైపూర్ హైవే వంటి హైవేలు కూడా ఉన్నాయి. జాతీయ రహదారుల రుసుము (ధరల నిర్ధారణ, సేకరణ) నియమాలు, 2008 ప్రకారం..నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం ఈ టోల్ రేట్లను సర్దుబాటు చేస్తుంది.తాజా టోల్ పన్ను పెంపు దేశవ్యాప్తంగా దాదాపు 855 టోల్ ప్లాజాలను ప్రభావితం చేస్తుంది. వీటిలో 675 ప్రభుత్వ నిధులతో నడుస్తున్నవి, 180 ప్రైవేట్ కాంట్రాక్టర్ల ద్వారా నిర్వహించడం జరుగుతోంది. అయితే భారత్?లోని మరో ప్రధాన రహదారి అయిన దిల్లీ–జైపూర్ హైవేలో ఖేర్కి దౌలా టోల్ ప్లాజా వద్ద ప్రయాణీకుల వాహనాలకు టోల్ పన్ను పెంపులేదు. కానీ భారీ వాహనాలకు మాత్రం ప్రతి రౌండ్‌కు రూ.5 చొప్పున పెంచారు.హైవే మౌలిక సదుపాయాలకు మద్దతుగా పెరిగిన టోల్ పన్ను నుంచి ఆదాయం: ఈ పెరుగుదల ప్రామాణిక వార్షిక సవరణలకు అనుగుణంగా ఉందని, ప్రతి హైవే సెగ్మెంట్‌కు వివిధ స్థాయిలలో వర్తిస్తుందని అధికారులు తెలిపారు. పెరిగిన టోల్ పన్ను ద్వారా వచ్చే అదనపు ఆదాయాన్ని హైవే మౌలిక సదుపాయాల నిర్వహణ, కొనసాగుతున్న విస్తరణ ప్రాజెక్టులకు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చింది.




# హైదరాబాద్‌లో భారీ వర్షం

## -జలమయమైన రహదారులు

**టీ మీడియా, ఏప్రిల్ 3,హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ నగరంలో సుమారు గంట పాటు వర్షం దంచి కొట్టింది. భారీగా కురిసిన వానతో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వర్షానికి వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్ ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వర్షపు నీరుతో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడ్డారు. నగరంలో వర్షం కారణంగా పలు చోట్ల విద్యుత్ నిలిచిపోయింది.సెక్రటేరియట్ ముందు చెరువును తలపిస్తున్న రహదారి : భారీగా కురిసిన వర్షానికి తెలంగాణ సెక్రటేరియట్ ముందు రహదారులు చెరువును తలిపించాయి. రహదారులపై భారీగా నీరు చేరడంతో అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఛార్మినార్‌లోని ఓ మీనార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది.వచ్చే 3 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు : ఖైరతాబాద్‌లో ప్రధాన రహదారిపై వరదనీరు భారీగా నిలిచింది. ఖైరతాబాద్ నుంచి పంజాగుట్ట వైపు వెళ్లే వాహనాలు ట్రాఫిక్ పోలీసులు దారిమళ్లిస్తున్నారు. తాజ్‌కృష్ణా వైపు వాహనాలు మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్‌లో మెర్క్యూరి హోటల్ వద్ద కారుపై చెట్టు కూలింది. ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. పలు చోట్ల ఈదురు గాలులకు చెట్లు నెలకొరిగాయి. దీంతో ట్రాఫిక్?కు అంతరాయం ఏర్పడింది. బేగంపేట, ఖైరతాబాద్, పంజాగుట్ట ప్రధాన మార్గల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాతావరణ కేంద్రం సూచనల మేరకు వచ్చే 3 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

## - విమర్శలను తిప్పికొట్టిన కేంద్ర సర్కార్



**టీ మీడియా, ఏప్రిల్ 3, ఢిల్లీ:** సుదీర్ఘ సంవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు–2025కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో వాడీవేడీ చర్చ జరిగింది. 12 గంటల పాటు సుదీర్ఘ చర్చ అనంతరం అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం స్పీకర్ ఓం బిర్లా ఓటింగ్ నిర్వహించారు. అనుకూలంగా 282 మంది సభ్యులు ఓటు వేయగా, 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు.అధికార, విపక్ష సభ్యుల వాద ప్రతివాదాలతో సభ ప్రతిధ్వనించింది. బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం తెల్లవారుజాము 2.15 గం.లు దాటే వరకూ చర్చ, ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. ఇటీవల కాలంలో ఇంత సుదీర్ఘ సమయం పాటు లోక్‌సభ భేటీ కొనసాగడం ఇదే ప్రథమం.బిల్లుకు ఎన్డీయే ప్రధాన భాగస్వామ్యపక్షాలైన తెదేపా, జేడీ(యు), శివసేన (శిందే), లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) మద్దతివ్వడంతో బీజేపీలో ఉత్సాహం ఇనుమడించింది. మరోవైపు విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలు ముక్తకంఠంతో బిల్లును వ్యతిరేకించాయి. తీవ్ర నిరసనను ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తన చేతిలోని బిల్లు ప్రతిని చింపివేశారు. వైకాపా కూడా బిల్లుకు ప్రతికూలంగానే స్పందించింది. చర్చ, ఆమోదం కోసం వక్ఫ్ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది.విపక్షాల నిరసనల మధ్యే మధ్యాహ్నం 12 గంటల సమయంలో వక్ఫ్ బిల్లును ప్రవేశపెడుతూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంటు భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) విస్తృత మంతనాలు జరిపి బిల్లులో పలు మార్పులు చేసిందని తెలిపారు. ముస్లింల మత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని విస్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తుల నిర్వహణను సమర్థంగా, పారదర్శంగా కొనసాగించటానికి యత్నిస్తున్నామని తెలిపారు. తాను కూడా మైనారిటీ వర్గానికి చెందిన వాడినేనని పేర్కొన్నారు. వక్ఫ్ ట్రైబ్యునళ్ల వద్ద చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత అవన్నీ సత్వరమే పరిష్కారమవుతాయని వివరించారు. అనంతరం విపక్ష సభ్యులు పట్టుపట్టడం వల్ల సవరణలపై సభాపతి విడివిడిగా ఓటింగ్ నిర్వహించారు.

### కాంగ్రెస్ 4డి దాడి

వక్ఫ్ బిల్లులోని పలు నిబంధనలను కాంగ్రెస్ పార్టీ ఎంపీలు తూర్పారబట్టారు. కేంద్ర ప్రభుత్వ ఉద్దేశాలను ప్రశ్నించారు. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగొయ్ పదునైన విమర్శలతో వాగ్బాణాలు సంధించారు. వక్ఫ్ బిల్లును రాజ్యాంగ ప్రాథమిక స్వరూపంపై దాడిగా అభివర్ణించారు. రాజ్యాంగాన్ని నీరుగార్చడం (డైల్యూట్), మైనారిటీలను అప్రతిష్ఠ పాల్జేయడం (డిఫేమ్), సమాజాన్ని విభజించడం (డివైడ్), ముస్లింల హక్కులను హరించడం(డిసెన్‌ఫ్రాంఛైజ్) అనే నాలుగు (4డి) లక్ష్యాలతోనే బిల్లును తీసుకొచ్చారని విరుచుకుపడ్డారు.

# సుప్రీంకోర్టు స్టే పై బి.సి.ఎఫ్ హర్షం



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముల్కీ రూల్స్ కు పెద్ద మనుషులు ఒప్పందానికి వ్యతిరేకంగా సీమాంధ్ర నాయకులు చేసినటువంటి స్వార్థపూరిత విధానాలకు వ్యతిరేకంగా తొలి తెలంగాణ ఉద్యమంలో నీళ్లు నిధులు నియామకాలు ఉద్యోగ అవకాశాలు అదే విధంగా భూమిని దురాక్రమణ చేస్తున్నారని 369 మంది పోలీస్ కాల్పులకు గురై అమరులైనారు ఆ తర్వాతనే కేంద్ర ప్రభుత్వం 6. ఫార్ములాకు అనుసరించి సెంట్రల్ యూనివర్సిటీకి 2340 ఎకరాల భూములు కేటాయించడం జరిగింది. ఈ భూములను క్రమంగా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాలు 2004 సంవత్సరంలో ఇతర ప్రయోజనాల కోసం అని చెప్పి యూనివర్సిటీ భూములను ఆక్రమించుకొని దుర్వినియోగం చేయడం జరిగింది. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐఎంజి సంస్థకు 400 ఎకరాల భూమిని అప్పగించి ఇలాంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా ఉంచడాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సదరు భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పుపై వెనుకబడిన కులాల సమాఖ్య బి సి ఎఫ్ హర్షం వ్యక్తం చేస్తున్నాము. ఎందుకంటే ఈ యూనివర్సిటీలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అగ్రకుల పేదలకు సంబంధించినటువంటి విద్యార్థులే చదువుకుంటారు. కానీ ధనికులైనటువంటి బడా భూస్వాములు పెట్టుబడిదారుల పిల్లలు విదేశాలలో చదువుకుంటారు. కాబట్టి పేద పిల్లలకు చదువుకునేటువంటి యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కావడం భవిష్యత్ తరాలకు చాలా నష్టం కాబట్టి వారి పక్షాన నిలబడి బి సి ఎఫ్ ఈ భూములను తిరిగి యూనివర్సిటీకి అప్పగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన నిర్ణయాన్ని మార్చుకొని ఈ భూములను సెంట్రల్ యూనివర్సిటీకి అప్పగించాలి. ఇప్పటి నుంచి అయినా ప్రభుత్వ భూములను అమ్మడం మాను కోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్ చెన్న రాములు ముదిరాజ్ నివాస గృహంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ ప్రసంగిస్తూ ఈ విషయాలను వివరించడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడి భగవంతుడు, రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు, అమలబాకుల రామన్ గౌడు రామన్ గౌడ్ పాల్గొన్నారు

# చెక్ డ్యాం నిర్మాణాల వల్ల కరువుకు చెక్

## -ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి




**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల్ గోడగర్ పల్లె గ్రామంలో వాటర్ షెడ్ కార్యక్రమంలో భాగంగా అధిక చెక్ డ్యాములను నిర్మించడం జరిగింది. చెక్ డ్యాముల పనితీరును గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నా రెడ్డి మాట్లాడుతూ 2002,.2003 సంవత్సర కాలాల్లో ఈ ప్రాంతం తీవ్ర కరువుకు నిలయంగా ఉండేదని ఈ ప్రాంత రైతన్నలు వేరే ప్రాంతాలకు వలసలు వెళ్లే వారని అన్నారు. నేను గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో ఎక్కువ బోర్లను వేయించామని కానీ వాటర్ సోర్స్ లేక పోవడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ ప్రాంత నాయకులు హనుమంతరావు నేను ఈ ప్రాంతంలో వాటర్ షెడ్ కార్యక్రమం ద్వారా గ్రామంలో కురిసే ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టేందుకుఎక్కువ చెక్ డ్యాములను నిర్మించామని అన్నారు. చెక్ డ్యామ్ లో నీరు నిల్వ ఉండడం ద్వారా భూగర్భ జలం పెరిగి ఈ ప్రాంత రైతులు నేడు సంవత్సర కాలంలో మూడు పంటలు పండించుకుంటూ లాభాలు పొందుతున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో అల్లం, బంగాళ దుంపలు, జొన్న మొక్కజొన్న పంటలు ఎక్కువగా పండి స్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని చూస్తే బాధ కలిగేదని కానీ ఇప్పుడు ఈ ప్రాంత ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు అని అన్నారు. ఆనాడు ఆ ప్రాంత అభివృద్ధికి సహకరించినందుకు గ్రామ ప్రజలు, రైతన్నలు చిన్నారెడ్డిని ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, కృపాకర్ రెడ్డి ,మాసిరెడ్డి గ్రామ ప్రజలు , ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## మహనీయుల ఉత్సవాల కమిటీ ఎంపిక

### -చైర్మన్గా గంధం గట్టయ్య

**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉత్సవాల కమిటీ చైర్మన్ ను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి బిల్డింగ్లో కలెక్టరేట్ లో ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ ఈడి కలెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ లో పూర్తి స్థాయిలో అనుభవం ఉన్న ఎంఆర్పిఎస్ అనుబంధ కమిటీల సమన్వయకర్త గా పనిచేసిన సీనియర్ నాయకుడు పూర్తి స్థాయిగా ప్రజలపై అవగాహన ఉన్న నాయకుడు ప్రజల సమస్యలను పరిష్కరించే మనస్తత్వం గల వ్యక్తి అవగాహన ఉన్న నాయకుడు గంధం గట్టయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఇతను గతంలో మాదిగ ఉద్యోగస్తుల సంఘంలో పని చేస్తు , ఒకపక్క ఉద్యోగం, మరొకపక్క పోరాటం చేస్తూ పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు ధర్నాలో రాస్తారోకలు చేసిన ఘనత గంధం గట్టయ్యకే దక్కింది . ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈయన పదవి కాలం సంవత్సరం పాటు ఉంటుందని సాంఘిక సంక్షేమ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఇట్టి కార్యక్రమంలో గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పట్టాల ప్రధాన కార్యదర్శి గద్వాల కృష్ణయ్య మాదిగ, ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర నాయకులు వెంకటయ్య మాదిగ ఉద్యోగస్తుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు , కాటేపాగ హుస్సేన్ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు, కొమ్ము చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజనగరం రాజేష్, డిఎస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### -సమస్యలపై కలెక్టర్కు వినతి

**టీ మీడియా, ఏప్రిల్ 3,వనపర్తి బ్యూరో :** వనపర్తి కేంద్రంలోని యాదవ భవన్ లో జిల్లా అధ్యక్షుడు రాసమోని బాలరాజు ఆధ్వర్యంలో జిల్లా కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాసమోని బాలరాజు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో జర్నలిస్టు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్నారు మంత్రుల పర్యటనలు , సభలు సమావేశాలు జరిగినప్పుడు అక్రిడిటేషన్ ఉన్నవారికే పాసులు ప్రజావాణి కార్యక్రమానికి రానివ్వకపోవడం అక్రిడిటేషన్ వ్యాలువ్ స్టిక్కర్లు అక్రిడిటేషన్ లేని జర్నలిస్టుల పై బెదిరింపులు (దాడుల) వంటి తదితర అవమానకరమైనటు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రింట్ ఎలక్ట్రాని (యూటుబ్) మీడియా చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండ చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వానికి ఉందన్నారు. జర్నలిస్టులకు జీతభత్యాలు ఉండవు అయిన సరే సమాజంలో ప్రజలకు ఏదో ఒక సేవా చేయాలనే మానవత్వంతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిలాగా పనిచేస్తూ జర్నలిజాన్నే నమ్ముకుని నిజమైన వర్కింగ్ జర్నలిస్టు రాత్రి పగలు వార్తలకొరకు పరుగు తీసే క్రమంలో అటువంటి జర్నలిస్టుకు ఏదైన జరిగితే వారి కుంటుంబం అంతా రోడ్డున పడుతుంది. అలాంటి వారి కుటుంబానికి 10' లక్షల రూపాయలు అనంతరం కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, జి వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ లను కలిసి జర్నలిస్టు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డబ్ల్యుజెఐ యూనియన్ కు సంబంధించిన విశ్వాసం నామసంవత్సర దైనందిని2025u26 పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్,రాష్ట్ర కార్యదర్శి చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు రాసమోని బాలరాజు, జిల్లా కార్యదర్శులు మురళి మోహన్, గోవింద్ గుప్తా గోపాల్, వీణ గోపాల్, ఈశ్వరయ్య, మంగరాయి వెంకటేష్, యాదయ్య సాగర్, తిరుపతి, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉగాది పురస్కారాన్ని అందుకున్న ఆత్మకూరు వాసి

**టీ మీడియా ఏప్రిల్ 3, ఆత్మకూరు :** మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రముఖ కాలిగ్రఫీ ఆర్టిస్ట్ కె. నవకాంత్ మాజీ సర్పంచ్ కట్టెలమండి రాములు కుమారుడు కు ఉగాది పురస్కారం లభించింది. త్యాగరాయ గాన సభలో నిన్న బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో మానస ఆర్ట్స్ థియేటర్ – త్యాగరాయ గానసభ వారు విశ్వవసు ఉగాది పురస్కారాన్ని ప్రముఖుల చేత అందజేసి సత్కరించారు.

# ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారం

- సుప్రీంకోర్టులో ముగిసిన విచారణ
- తీర్పు రిజర్వ్ చేసిన ధర్మాసనం



**టీ మీడియా, ఏప్రిల్ 3, ఢిల్లీ:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 10 మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగింది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కార్యదర్శి తరఫున న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించారు. కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద తరఫున ఆర్యామ సుందరం వాదించారు. అనంతరం ఇరు పక్షాల వాదనలను ముగించిన దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వులో ఉంచింది.

**మీ దృష్టిలో రీజనబుల్ టైం అంటే ఏంటి?**

సుప్రీంకోర్టులో గురువారం జరిగిన విచారణలో తొలుత అభిషేక్ మనుసింఘ్వీ తన వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని న్యాయస్థానం దృష్టికి ఆయన తీసుకెళ్లారు. దీనిపై జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ 'మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి?' అని సింఘ్వీని ఆయన ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందని, సుప్రీంకు వచ్చిన తర్వాత వారి తీరు పూర్తిగా మారిపోతోందని వ్యాఖ్యానించారు. కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా? : ఇటీవల అసెంబ్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి ప్రస్తావించారు. 'ఉప ఎన్నికలు రావు స్పీకర్ తరఫున కూడా చెబుతున్నా" అంటూ ఆయన వ్యాఖ్యానించారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని అన్నారని తెలిపారు. దీనిపై జస్టిస్ గవాయ్ స్పందిస్తూ ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా? గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా? అని జస్టిస్? గవాయ్? ప్రశ్నించారు.

**మేం సంయమనం పాటిస్తున్నాం**

మరోవైపు అభిషేక్ మనుసింఘ్వీ కలుగజేసుకుని ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతమన్న ధర్మాసనం వాటిని పక్కన పెట్టింది. ముఖ్యమంత్రి మాటలు కోర్టు ధిక్కారం కింద తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ గవాయ్ అన్నారు."మేం సంయమనం పాటిస్తున్నాం. మిగతా 2 వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలి"అని ఆయన వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూశారని సింఘ్వీ పేర్కొనగా సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడి వరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయాలి



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం ఆరో వార్డు పీర్లగుట్ట మీద ఉన్న డబల్ బెడ్రూం ల దగ్గర ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్. డబల్ బెడ్రూమ్ ల దగ్గర నిత్యం మనుషులు ఈ ట్రాన్స్ఫార్మర్ పక్క నుంచి వెళ్తూ ఉంటారు. వేసవి సెలవులు వచ్చాయి కాబట్టి చిన్నపిల్లలు ఆ చుట్టు పక్కల తిరుగుతూ, ఆడుకుంటూ ఉంటారు. ఈ పరిసరాలలో మేకలు, గొర్రెలు , కుక్కలు తిరుగుతూ ఉంటాయి. కాబట్టి ప్రమాదం జరగక ముందే విద్యుత్ డిపార్ట్మెంట్ ఏఈ స్పందించి కంచె ఏర్పాటు చేయాలి అని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య కోరారు.

## కురుమూర్తి స్వామి వారి హుండీ లెక్కింపు



**టీ మీడియా, ఏప్రిల్ 3 ,చిన్నచింతకుంట :** దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలంలో గల శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మపురం గ్రామం శ్రీ స్వామివారి హుండీ ఈరోజు లెక్కింపగా వచ్చిన రూపాయలు 9,90,934 రూపాయలు వచ్చిందని ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్ రెడ్డి తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు భారతమ్మ ఉద్యాల శేఖర్, కమలాకర్ భాస్కరా చారి, చిన్న వడ్డేమన్ పి.నాగరాజు చక్రవర్దన్ రెడ్డి రాములు వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు వెంకటయ్య సత్యనారాయణ, అనంత విజయ్ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిభిరాలకు ధరఖాస్తుల ఆహ్వానము



**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** జిల్లా యువజన , క్రీడల కార్యాలయము, వనపర్తి వారి ఆద్వర్యములో మే 1 నుండి మే 31, 2025 వరకు వనపర్తి జిల్లాలోని 14 సం లోపు వయస్సు కలిగిన బాలబాలికలకు ప్రాముఖ్యత కలిగిన కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్, హాకీ, మరియు ఇతర క్రీడల నందు పది (10) వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించుటకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ, వారు అనుమతి ఇవ్వడం జరిగినది. ఇట్టి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించుటకు వనపర్తి జిల్లాలోని ఉత్సాహవంతులైన వ్యాయామ ఉపాధ్యాయులు , సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. క్రీడా శిక్షణ నిర్వాహకులకు గౌరవ వేతనము , క్రీడా సామాగ్రి అందించబడును కావున వనపర్తి జిల్లాలోని ఉత్సాహవంతులైన వ్యాయమ ఉపాధ్యాయులు , సీనియర్ క్రీడాకారులు వారు నిర్వహించ దలిచిన క్రీడా వివరములు, గ్రామము, ప్రదేశము తెలియ పరుచుచూ పూర్తి వివరాలతో తమ దరఖాస్తులను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు ఉన్న రెండోవ అంతస్తు రూమ్ నెం. 201 లోని జిల్లా యువజన , క్రీడల కార్యాలయములో ఏప్రిల్ 8 తేదీన సాయంత్రం 5.00 గంటల లోపు సమర్పించవలసిందిగా కోరడమైనది. ఇతర వివరాలకు 9866292353, 9959205995, 9885851813. నెంబర్స్ కు సంప్రదించగలరు.

## బడంపేట శివయ్యను దర్శించుకున్న ఎరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి




**టీ మీడియా, ఏప్రిల్ 3, వనపర్తి బ్యూరో :** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల్ బడం పేట గ్రామ శివాలయంలో గల వేద పండితులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. చిన్నారెడ్డి శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ప్రజా ప్రభుత్వ పనితీరుతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుండాలని మల్లికార్జునుని వేడుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు చిన్నారెడ్డి ని సన్మానించి,జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, కృపాకర్ రెడ్డి, మాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్ర జపంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, ఏప్రిల్ 3, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ,గండిమైసమ్మ గణేష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సర్వదేవత మూల మంత్ర జపంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించబోయే శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్య స్వామి,నాగదేవత,నవగ్రహాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ వీరాంజనేయుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాము గౌడ్,మల్లేష్ యాదవ్, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, పూలెందర్ రెడ్డి, సుజిత్, మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## రంగురంగుల వస్త్రమైన 'గిలాఫ్' అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 3, మేడ్చల్:**

ఖ్వాజా గరీబ్ నవాజ్ హజ్రత్ మొయినుద్దీన్ చిస్తీ రహమతుల్లా అలైహి అజ్మీర్ షరీఫ్ దర్గాలో సమర్పించడానికి అలంకరించబడిన రంగురంగుల వస్త్రమైన 'గిలాఫ్'ను గురువారం బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి మేడ్చల్ మాజీ కో అప్షన్ సభ్యులు మహెబూబ్ అలీ కి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం మైనార్టీ నాయకులతో కలిసి ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మైనారిటీ ప్రెసిడెంట్ అభిద్, లల్లూ, యూసుఫ్, నసీర్, తాజ్, అజార్ తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పెద్దపల్లి డిసిపి

**టి మీడియా, ఏప్రిల్ 3, రామగుండం క్రైమ్:** పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్,అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సిఐ ని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు.

## శీకాంత్ యాదవ్ కుటుంబాన్ని -పరామర్శించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 3,మేడ్చల్:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బింగి శ్రీకాంత్ యాదవ్ తల్లి బింగి అంజమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి జయమ్మ గారి పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించడం చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు.

# 3 రోజుల్లో 100 ఎకరాల్లో చెట్లు కొట్టివేత

- చిన్న విషయం కాదు
- సీఎస్ సమాధానం చెప్పాలన్న సుప్రీం
- చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నించిన జస్టిస్ గవాయ్



**టీ మీడియా, ఏప్రిల్ 3,ఢిల్లీ:** కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు అన్ని రకాల చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ భూముల అంశంపై సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఉదయం విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు ఇవాళ మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను పంపారు.

**సీఈసీ అనుమతి తీసుకున్నారా?**

హైకోర్టు నివేదికను పరిశీలించిన జస్టిస్ గవాయ్ ధర్మాసనం, చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది. ఈ వ్యవహారానికి సంబంధించి వార్తా కథనాలను అమికస్ క్యూరీ జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు మెన్షన్ చేసింది. 3 రోజుల్లో 100 ఎకరాల్లో చెట్లు కొట్టివేత చిన్న విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. చెట్ల కొట్టివేతకు సీఈసీ అనుమతి తీసుకున్నారా అని ప్రశ్నించింది. తమ ప్రశ్నలకు చీఫ్ సెక్రటరీ సమాధానం చెప్పాలన్న సుప్రీంకోర్టు, జరిగిన దానిపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈనెల 16కు వాయిదా : తిరిగి ఈనెల 16న తదుపరి విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. ప్రభుత్వం మార్చి 15న వేసిన కమిటీలోని అధికారులు కూడా జవాబు చెప్పాలని ఆదేశించింది. తదుపరి ఆదేశాలిచ్చేవరకూ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న ధర్మాసనం, ఉల్లంఘనలు జరిగితే సీఎస్ వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలుపుతూ మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలో ఉందని సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకొవచ్చారు. అటవీ భూమి (ఫారెస్ట్? ల్యాండ్?) అని ఆధారాలు లేవని న్యాయస్థానానికి తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వడం లేదని, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.

**హైకోర్టులోనూ విచారణ**

మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్?, హెచ్?సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిల్?( ప్రజా ప్రయోజన వ్యాజ్యం)పై హైకోర్టులో ఇవాళ కూడా విచారణ జరిగింది. నిన్న ఇవాల్టి వరకు పనులు ఆపాలని ఆదేశించిన ధర్మాసనం ఈనెల 7 వరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించింది.



## ఎన్నికలు వస్తే బీఆర్ఎస్‌కు 100 సీట్లు

### బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన కేసీఆర్

**టీ మీడియా, ఏప్రిల్ 3,హైదరాబాద్ బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫారాలపై పోటీ చేసే వారంతా సునాయసంగా గెలిచే పరిస్థితి ఉందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే వంద సీట్లు ఖాయమని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. ఓ సంస్థ హైదరాబాద్, రంగారెడ్డి మినహా 90 నియోజకవర్గాల్లో సర్వే చేయిస్తే బీఆర్ఎస్ 76 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని తేలిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పనైపోయిందని ఒకటి, రెండు చోట్ల బీజేపీ ఉన్న లెక్క కాదని అన్నారు.

పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో ఎర్రవెల్లిలోని తన నివాసంలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ నెల 27వ తేదీన వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బహిరంగసభ, పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణపై సమావేశంలో చర్చించారు. వివిధ అంశాలకు కేసీఆర్ నేతలకు దిశానిర్ధేశం చేశారు. అటు బీఆర్ఎస్ రజతోత్సవ పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్? నేతలతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చాలా త్వరగా బదనాం అయిందని, తన రాజకీయ జీవితంలో ఇటువంటి ప్రభుత్వం, పాలనను చూడలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో అందిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇప్పుడు ప్రజలు కోల్పోయారని అందుకే తమను మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు. ఇప్పుడు నష్టపోయిన ప్రజలు గతంలో మంచి ఇచ్చిన పార్టీనే కోరుకుంటారు తప్ప ఇంకొకరిని కాదన్నారు. రాష్ట్రంలో బీజేపీ గురించి ప్రజలు ఆలోచించరని కేసీఆర్ వ్యాఖ్యానించారు. పార్టీ నేతలంతా నిత్యం ప్రజల్లో ఉండాలని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కేసీఆర్? సూచించారు. మహిళా రిజర్వేషన్లను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్?లో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలని తెలిపారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ రాష్ట్రం సొంతబిడ్డ లాంటిదని, బిడ్డ బాగోగులు తప్ప ఇంకోటి ముఖ్యం కాదని పేర్కొన్నారు. కానీ, మిగతా పార్టీలకు అలా ఉండదని, వారికి పదవుల కోసం రాజకీయం మాత్రమేనని ఆయనన్నారు.

**బీఆర్ఎస్ రజతోత్సవ పాట ఆవిష్కరణ**

బీఆర్ఎస్ రజతోత్సవ పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. పార్టీ రజతోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బండెనక బండి కట్టి.. గులాబీల జెండ పట్టి.. అని పాట రాసి పాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానంపై పాటలు, కళారూపాలు రూపొందించాలని రసమయి బాలకిషన్?కు కేసీఆర్ సూచించారు.



## మంత్రివర్గ సమావేశంలో 9 అంశాలపై చర్చ

### -డ్రోన్ కార్పొరేషన్‌కు లభించన ఆమోదం

**టీ మీడియా, ఏప్రిల్ 3, అమరావతి :** సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ వివిధ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అనకాపల్లి జిల్లా డీఎల్ పురం సమీపంలో ఆర్సెలార్ మిట్టల్ నిస్సాన్ కార్పొరేషన్‌కు క్యాప్టివ్ పోర్టు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రూ.11,000 కోట్లతో రెండు దశలుగా నిర్మించనున్న క్యాప్టివ్ పోర్టులో ప్రత్యక్షంగా 6000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇందుకు కాకినాడ గేట్ వే పోర్టు అగ్రిమెంట్ నిబంధనల్ని సవరించేందుకు కేబినెట్ సమ్మతి తెలిపింది.

**బార్ లైసెన్సు ఫీజు కుదింపు**

పర్యాటకానికి ఊతం ఇచ్చేలా 3 స్టార్ అంత కంటే ఎక్కువ స్టార్ హొటళ్లలో బార్ లైసెన్సు ఫీజును రూ.25 లక్షలకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. హడ్కో నుంచి నుంచి ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.710 కోట్లు రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు జలవిద్యుత్ కేంద్రం నిర్మాణంలో ఆర్బిట్రేషన్ తీర్పు మేరకు ఏపీ జెన్‌కో, నవయుగ ఇంజినీరింగ్ లిమిటెడ్‌లకు రూ.1735 కోట్లు చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగానే ఈ చెల్లింపులు చేయాల్సి వచ్చిందని మంత్రి పార్థసారథి వివరించారు.

**ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌కు లభించన ఆమోదం**

చింతలపూడి లిఫ్ట్ లైనింగ్ పనులపై విచారణకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. గతంలో ఈ పనులకు రూ.44 కోట్లు వ్యయం చేశారని అయితే లైనింగ్ పాడై పదేపదే పూడిక వస్తుండటంపై విచారణ జరపాల్సిందిగా కేబినెట్‌లో తీర్మానించామని మంత్రి పార్థసారథి తెలిపారు. తదుపరి కేబినెట్‌కు నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించామని వెల్లడించారు. ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌ను విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు కేబినెట్‌లో ఆమోదం లభించలేదు. దీన్ని తదుపరి సమావేశానికి నివేదించనున్నారు. పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును సాకారం చేసేలా జలహారతి కార్పొరేషన్ పేరిట ఓ ఎస్?పీవీని ఏర్పాటు చేసేందుకు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.80,000 కోట్ల నిధులు అవసరమన్న మంత్రి పార్థసారథి కేంద్రం సహకారం కోసం సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

## ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ , ప్రజా సంక్షేమానికి కృషి....

### - మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి





**టీ మీడియా, ఏప్రిల్ 3,ఖమ్మం రూరల్** :ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలం కస్నాతండ గ్రామంలో కస్నాతండ – తోడేళ్ళ గూడెం రోడ్డు వయా మద్రికుంట వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా దీవెనలతో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా ఉండటంలో పాలేరు ప్రజల ఆశీర్వాదం ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల 65 వేల 631 మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 670 కోట్ల రూపాయలు రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. ఉగాది పర్వదినం నుంచి రేషన్ కార్డు ద్వారా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో అర్హులైన వారికి నూతన రేషన్ కార్డుల జారీ చేస్తామని అన్నారు. పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, శ్రీరామ నవమి తర్వాత కస్నా తండా లో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. కస్నాతండ – తోడేళ్ళ గూడెం రోడ్ వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, కస్నా తండా నుంచి ములకలపల్లికు 3 కోట్ల 74 లక్షల మంజూరయ్యాయని రాబోయే వారం రోజులలో ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కస్నాతండా గ్రామంలో 8 కోట్ల 30 లక్షల విలువ గల పనులు మంజూరు చేసుకున్నామని, వీటిని క్రమపద్ధతిలో పూర్తి చేసుకుందామని అన్నారు. కమ్యూనిటీ హాల్, పల్లె దవాఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి నేడు అనేక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారని, విద్య , వైద్యం, వ్యవసాయ రంగాలలో ప్రజల సంక్షేమం కోసం దృష్టి సారించారని అన్నారు. వరదల సమయంలో 3 రోజుల వ్యవధిలో పది వేల రూపాయల పరిహారం అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో సహాయక చర్యలు

### -చేపట్టిన డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు

**టీ మీడియా, ఏప్రిల్ 3,హైదరాబాద్ బ్యూరో:** జోరు వానతో హైదరాబాద్ మహానగరం తడిసి ముద్దైంది. నిన్నటి వరకు పెరిగిన ఉష్ణోగ్రతలతో ఉక్కిరిబిక్కరైన నగరవాసులకు వర్షం ఉపశమనం కల్పించినప్పటికీ ప్రధాన రహదారులపై వరద నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం, పలు చోట్ల చెట్లు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

**వాహనాలను బయటకు తీసిన ట్రాఫిక్ పోలీసులు**

ఖైరతాబాద్ – పంజాగుట్ట ప్రధాన రహదారిలో ప్రయాణిస్తున్న కారుపై చెట్టు విరిగిపడటంతో ఇద్దరు మహిళలకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఆ మార్గంలో రాకపోకలకు నిలిచిపోవడంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న డీఆర్ఎఫ్ సిబ్బంది కారుపై పడిన చెట్టు కొమ్మలను తొలగించి కారును పక్కకు జరిపారు. ఆ తర్వాత రాకపోకలను పునరుద్దరించారు. వరద నీరు నిలిచిపోకుండా ఉండేందుకు కేసీపీ జంక్షన్, సచివాలయం, రాజ్ భవన్ రోడ్డు వద్ద నిర్మించిన భారీ సంపుల వద్ద చెత్తా చెదారం కొట్టుకురావడంతో వరద నీరు భారీ నిలిచిపోయి వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఛార్మినార్?లోని ఓ మినార్ కు సంబంధించిన పెచ్చులు ఊడిపడ్డాయి. చాదర్ ఘాట్ సహా పలు ఆర్వోబీల వద్ద వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చాదర్ ఘాట్ వద్ద వరదలో చిక్కుకున్న వాహనాలను ట్రాఫిక్ పోలీసులు బయటకు తీశారు

**హైడ్రా, డీఆర్?ఎఫ్? బృందాల సహాయక చర్యలు**

ఖైరతాబాద్, రాజ్ భవన్ రోడ్, దిల్ సుఖ్ నగర్?లోనూ చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. తెలుగుతల్లి ఫ్లైఓవర్ వద్ద సచివాలయం ఎదురుగా వరద నీరు నిలిచిపోవడంతో చెరువును తలపించింది. ఈదురు గాలులతో పాటు వర్షానికి నేలకొరిగిన చెట్లను హైడ్రా, డీఆర్?ఎఫ్? బృందాలు యుద్ధ ప్రాతిపదికన తొలగించాయి. పలుచోట్ల వరద నీరు నిలిచిపోగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. సోమాజిగూడలో చెట్లు పడిన ప్రాంతాలను, నీరు నిలిచిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. సైదాబాద్ స్టేట్ బ్యాంక్ కాలనీ, బషీర్ బాగ్, నెక్లెస్ రోడ్డు, ముషీరాబాద్, అసెంబ్లీ రోడ్డు, బంజారాహిల్స్ తదితర ప్రాంతాలలో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను డీఆర్ఎఫ్ బృందాలు తొలగించాయి. ఓల్డ్ అల్వాల్, ఎల్ బీ నగర్, బేగంపేట, మాదాపూర్, మెహిదిపట్నంలోని ఎన్?ఎమ్?డీసీ వద్ద మోకాళ్ల లోతు నిలిచిన వరద నీటిని డీఆర్?ఎఫ్? బృందాలు తొలగించాయి.

**రోడ్లన్నీ జలమయం**

నల్లకుంట పద్మ కాలనీలో మురుగునీటి కాలువలు ఓవర్ ఫ్లో అయి రోడ్లపై ప్రవహించడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. రామ్?నగర్?లో ఈదురు గాలులకు చెట్టు కూలి విద్యుత్ స్తంభంపై పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సికింద్రాబాద్ బోయిన్ పల్లిలోని హర్షవర్ధన్ కాలనీలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. దిల్ సుఖ్ నగర్, సైదాబాద్, సంతోష్ నగర్, చంపాపేట్, కర్మన్ ఘాట్, సరూర్ నగర్, కొత్తపేట, చైతన్య పురి పరిసర ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి.





## వర్షం ధాటికి పెచ్చులూడిన చార్మినార్

### భాగ్యలక్ష్మి ఆలయం వైపు పడిన పెచ్చులు

**టీ మీడియా, ఏప్రిల్ 3, హైదరాబాద్** :లో గురువారం వర్షం దంచికొట్టింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. చార్మినార్ ప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. వర్ష ప్రభావం కారణంగా చారిత్రక కట్టడం చార్మినార్ పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. భాగ్యలక్ష్మి దేవాలయం వైపున ఉన్న మినార్‌లో పై కప్పు నుంచి పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతంలో కూడా భారీ వర్షాల నేపథ్యంలో ఇదే మినార్ పైభాగం నుంచి పెచ్చులు ఊడిపడిన విషయాన్ని స్థానికులు గుర్తు చేస్తున్నారు. చార్మినార్ కు నాలుగు మినార్‌లు ఉండగా, వాటిలో ఓ మినార్‌కు పగుళ్లు ఏర్పాడ్డాయి. గతంలో ఒక మినార్ పెచ్చులు ఊడి నేలపై పడిపోయాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు కట్టడాన్ని పరిశీలించారు. అనంతరం మరమ్మతు చర్యలు చేపట్టారు. గోల్కొండ పాలకుడు మొహమ్మద్ కులీ కుతుబ్ షా 1591లో చార్మినార్ ను నిర్మించారు. క్రీస్తుశకం 1591లో ప్లేగు వ్యాధి నివారణకు గుర్తుగా ఈ కట్టడాన్ని నిర్మించినట్లుగా చెబుతారు. చార్మినార్‌కి ఇలా పెచ్చులూడటం ఇదే తొలిసారి కాదు. గత 20-30 సంవత్సరాల్లో అనేకసార్లు చార్మినార్ నుంచి పెచ్చులు ఊడి పడ్డాయి. నిజానికి చార్మినార్ ప్రధాన కట్టడానికి సమస్య లేకపోయినా, చుట్టూ ఉండే సున్నపు మిశ్రమంతో చేసిన అదనపు నిర్మాణాలు కొంత కాలంగా దెబ్బతింటూ వస్తున్నాయి. భారత పురావస్తు శాఖ దీనికి మరమ్మతులు చేపడుతూనే ఉంది. అయితే తాజాగా కురిసిన భారీ వర్షానికి పెచ్చులు ఊడిపడటం మరింత ఆందోళన రేకెత్తిస్తోంది.

## అపార్ట్‌మెంట్‌పై భారీ శబ్ధంతో పిడుగు

### సీసీ టీవీ కెమెరాలో రికార్డ్



**టీ మీడియా, ఏప్రిల్ 3, హైదరాబాద్** :నగరాన్ని వర్షం ముంచెత్తింది. ఏప్రిల్? 3న మధ్యాహ్నం 2 గంటలకు వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు మెరుపులతో నగరంలోని పలు చోట్ల భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లపై వరద నీరు నిలిచిపోయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మండుటెండలో వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. అయితే తార్నకలోని ఓ అపార్టుమెంట్‌లో పిడుగు పడింది. ఎన్‌వీఆర్ స్నిగ్ధ అపార్ట్మెంట్ 5 అంతస్తు పైన ప్రవారీ గోడ అంచుపై పిడుగు పడింది. దీంతో గోడ స్వల్పంగా ధ్వంసం అయింది. భారీ శబ్దంతో పిడుగు పడిందని అపార్ట్మెంట్ వాసులు పేర్కొన్నారు. గోడ విరిగిపడి ఇటుక పెల్లలు తమ గార్డెన్ లో పడిపోయాయని ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని వారు చెప్పారు. భారీ భవంతుల వద్ద పిడుగు నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఫేక్ వీడియోలు ప్రచారం -నేతలపై కేసు నమోదు




**టీ మీడియా,ఏప్రియల్ 3,హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. నకిలీ వీడియోలు ప్రచారం చేస్తున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భూములను తీసుకోవద్దని, అక్కడున్న చెట్లను తొలగించవద్దని హెచ్‌సీయూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నిరసనలు కాస్త పెద్దఎత్తున ఘర్షణలకు దారి తీశాయి.

నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ సైతం చేశారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మరోవైపు విద్యార్థుల నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్?గా మారాయి. అయితే యూనివర్సిటీలో విద్యార్థుల నిరసనలకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దిలీప్, క్రిశాంక్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అందిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు చర్యలు చేపట్టారు.

ఈ మేరకు దర్యాప్తు చేపట్టి గులాబీ పార్టీ నేతలపై కేసు బుక్ చేశారు. దిలీప్, క్రిశాంక్ ఇద్దరూ హెచ్‌సీయూ అధికారులను సంప్రదించకుండా వీడియోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. ప్రజల్లో అశాంతిని కలించేలా, ప్రజలను రెచ్చగొట్టేలా భూముల వివాదంపై ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో పోస్టులు పెట్టారని తెలిపారు. వీరిపై 353 1(%ు), 353 1(ు),353(2), 192, 196(1), 61 (1)(ఖ%) బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు..

## అప్రమత్తంగా ఉండండి

### -సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలులి



**టీ మీడియా,ఏప్రియల్ 3, హైద్రాబాద్:**

అకాల వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నగరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, హైడ్రా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని చెప్పారు. జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించాలని చెప్పారు. పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం, ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.